# మనం

కృష్ణా / గుంటూరు


ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

గురువారం | 21 | ఆగష్టు | 2025 | పేజీలు: 5


## గోదావరి, కృష్ణా నదులకు వరద ప్రవాహం



2 లో



# దుర్గ గుడిలో నిద్రావస్థలో వైదిక కమిటీ..?

- విజయవాడ పశ్చిమ, మనం న్యూస్

5 లో

# ఆలోచన నుంచి ఆవిష్కరణ వరకు

రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్తో స్టార్టప్లకు సరికొత్త ఊపు

వినూత్న వ్యవస్థను యువత సద్వినియోగం చేసుకోవాలి

ఆలోచన అనేది ఎంత ఇన్నొవేటివ్‌గా ఉండాలి

ఆర్టీఐహెచ్ స్పోక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



3 లో

-విజయవాడ సెంట్రల్, మనం న్యూస్

## ధాన్యం సేకరణ పై కలెక్టర్ సమీక్ష



5 లో



5 లో

## ఇంద్రకీలాద్రి దసరా మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం


# జంక్షన్ లో ఘనంగా వైయస్సార్ పార్టీ నాయకులు కిరణ్ మూర్తి జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 20 ( మనం న్యూస్ ):** వైయస్సార్ పార్టీ నాయకులు కిరణ్ మూర్తి జన్మదిన వేడుకలు హనుమాన్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ పాల్గొని కేక్ కటింగ్ చేసి శాలువాతో సత్కరించి కిరణ్ మూర్తి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మిత్రులు పాల్గొని కిరణ్ మూర్తి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోదావరి, కృష్ణా నదుల వరద ప్రవాహం ఉధృతం

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 20 (మనం న్యూస్):** ఎగువ రాష్ట్రల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదికి వరద ఉధృతంగా వచ్చి చేరుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. బుధవారం సాయంత్రం 8 గంటల నాటికి భద్రాచలం వద్ద నీటిమట్టం 47.4 అడుగులు అందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద రాత్రి 8 గంటలకు ఇన్, ఔట్ ఫ్లో 8.28 లక్షల క్యూసెక్కులు ఉందని, రేపటిలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. ముందస్తుగా ప్రభావితం చూపే అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మండల అధికారులను అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ తెలిపారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని పర్యవేక్షిస్తూ అధికారులకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇస్తున్నామన్నారు. మరోవైపు ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.67 లక్షల క్యూసెక్కులు ఉందని, మొదటి హెచ్చరిక కొనసాగుతుందని తెలిపారు.సహాయక చర్యలకు ఎస్డీ ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. గోదావరి,కృష్ణా నదుల వరద ప్రవాహం వివిధ ప్రాజెక్టులలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటర్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదని సూచించారు. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని చెప్పారు.



# ఇబ్రహీంపట్నం ఫెర్రి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా నది

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు20 (మనం న్యూస్)** బుధవారం నాడు ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీశైలం, పులిచింతల ఆనకట్టల నుండి దిగువకు వదిలిన 5.5 క్యూసెక్కుల నీరు బుధవారం నాడు ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్దకు చేరుకోవడంతో నదీ ఉగ్రరూపం దాల్చింది. దీంతో రెవెన్యూ అధికారులు స్థానిక ప్రజలను అప్రమత్తం చేశారు. నదీ పరివాహక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. మండల తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు వీఆర్వో లతో కలిసి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న వాళ్ళు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేదు

- **ముందస్తు జాగ్రత్త చర్యలుగా 24 గంటలు పని చేస్తున్న ఫ్లడ్ రెస్పాన్స్ టీం**
- **విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 (మనం న్యూస్ ):** వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం సాయంత్రం రామలింగేశ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్ ప్రాంతం చివర గల రిటైనింగ్ వాల్ వద్ద వరద ముందస్తు చర్యల్లో భాగంగా చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ వద్ద లేదు రెగ్యులేటర్ వద్ద ఐమ్యూనిటీ సెక్రటరీలు మూడు షిఫ్ట్ లలో 24 గంటలు ఎప్పటికప్పుడు అక్కడున్న రీడింగ్ ని తమకు సమర్పిస్తున్నారని, ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానది ప్రవాహం కానీ, వెలగలేరు వద్ద బుడమేరు ప్రవాహం కానీ అదుపులోనే ఉన్నాయని ఎటువంటి ప్రమాదం లేదని, అయినప్పటికీ వరద ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజల నివాస స్థలాల్లోకి నీరు చేరకుండా, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని, ఇంతకుముందు 30జిఙసామర్థ్యం గల మోటర్ ను 120 జిఙసామర్థ్యం వరకు పెంచి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ అన్నారు. ఈ చర్యలు వరద హెచ్చరిక జారీ చేసిన దగ్గర నుండి ఏర్పాట్లు చేసుకున్నారని వరద ముంపు ప్రాంతాల్లో ప్రతి చోట ఇటువంటి ఏర్పాట్లను చేసి ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకునేందుకే ఫ్లడ్ రెస్పాన్స్ టీమ్లను 24 గంటలు, మూడు షిఫ్ట్ లో పెట్టుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారని తెలిపారు పర్యటనలో జోనల్ కమిషనర్ కే. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఈస్ట ఎంఆర్ఓ రేవతి, సిబ్బంది పాల్గొన్నారు

# టీడీపీ సభ్యత్వం కలిగిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం

- **ఎమ్మెల్యే బొండా ఉమా**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 (మనం న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన ' శంకర్ హనుమంతు' కుప్రమాద బీమాగ్గా5 లక్షల రూపాయలు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా అందజేత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు29వ డివిజన్మధురనగర్ లో నివాసం ఉండి 2025 ఏప్రిల్ 15 తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 'శంకర్ హనుమంత్'కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమా చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులక్కు5 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది బొండా ఉమా మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు స్థాపించినటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని అనేక సందర్భాలలో నందమూరి తారక రామారావు చెప్పినటువంటి అంశాన్ని గుర్తు చేస్తూ చంద్రబాబునాయుడు పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుండితెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా, మరియు మరణిస్తే మట్టి ఖర్చుల నిమిత్తం సహజ మరణం చెందితే వారికి కూడా తెలుగుదేశం పార్టీ నుండి ఆర్థికంగా ఆదుకోవడం ఆనవాయితీగా వస్తుందనినేడు కార్యకర్తల అభివృద్ధి సంక్షేమాన్ని బాధ్యతలు తీసుకున్న యువ నేత నారా లోకేష్ బాబు 2025 -2026 నూతన సభ్యత్వ చేరిక భాగంలో ప్రమాదం జరిగితే 5 లక్షల రూపాయలు ఇస్తామన్న్ది100 రుసుము చెల్లించినటువంటి వారికి యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుదన్నారు

# సోలార్ రూఫ్ టాప్ ప్రయోజనాన్ని నియోజకవర్గ అపార్ట్మెంట్ వాసులతో సమావేశాలు ఏర్పాటు చేస్తాం



**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 20 (మనం న్యూస్):** ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో తొలి 300 యూనిట్లు లబ్ధిదారుడు ఉచితంగా వాడుకోవచ్చు, మిగిలిన యూనిట్లను నెట్ మీటరింగ్ ద్వారా విక్రయించుకుని ఆదాయం కూడా పొందొచ్చు అని నియోజకవర్గ కరెంటు సిబ్బంది ప్రజలకు వివరించాలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందునియోజకవర్గ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఇ సిబ్బందితో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు సమావేశాన్ని ఏర్పాటు చేసి'ఎల్విన్ ఎనర్జీ సంస్థ' ద్వారాప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం' పై ప్రజలకు తెలియజేసి ప్రతి ఒక్కరి సొంత ఇంటి రూఫ్ టాప్ మీద సోలార్ పలకలు అమర్చే విధంగా పథకాన్ని కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఇ సిబ్బంది ప్రజలకు వివరించాలి అని తెలియజేసారు బొండా ఉమా మాట్లాడుత ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్తును ఉత్పందించాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ పథకాన్ని తీసుకొని వచ్చారు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున డ్వాక్రా ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు, ఎలక్ట్రిక్ సిబ్బంది, అృలు, అఉలతోసమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సెంట్రల్ నియోజకవర్గంలో 1 లక్షల 18వేల ఇళ్లు ఉన్నాయని దానిలో 50వేల ఇళ్లకు సోలార్ పవర్ను పెట్టించాలనేదే తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని, ఈ సోలార్ పవర్ను పెట్టుకున్న వారికి రూపాయి పెట్టుబడి కూడా లేకుండా ఉచితంగా అందిస్తున్నామని, సోలార్ పవర్ ను పెట్టుకున్న వారికి 0 కరెంటు బిల్లు 450 యూనిట్లు తయారు అవుద్దని వినియోగదారుడు 300 యూనిట్లు కరెంటు వినియోగిస్తే మిగిలిన 150 యూనిట్లకు తిరిగి వారి ఖాతాలోకే నగదు జమవుతుందని. దీనివల్ల ప్రతి ఒక్క ఇంటి నుంచి విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చని, దీనివల్ల కరెంటు బిల్లు భారం కూడా ప్రజలకు ఉండదని 3 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ కు మొత్తం ఖర్చు2,23,000, రాయితీ78,000, వినియోగదారు చెల్లించాల్సింది1,45,000, డౌన్ పేమెంట్23,000, రుణం1,22,000, నెలసరి ఉఋ1,352. నెలకు 450 యూనిట్లు ఉత్పత్తి అవుతాయి, యూనిట్ ధర9.75 ప్రకారం4,388 ఆదా, ఉఋ తీసివేస్తే3,036 లాభం అని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ కార్యాలయంలో లో ఈ ప్రక్రియ కు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న తమ కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని తెలియజేసారు కార్యక్రమంలో సెంట్రల్ న ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్ యు సి డి సి డి ఓ జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ఆలోచన నుంచి ఆవిష్కరణ వరకు..

- రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్తో స్టార్టప్లకు సరికొత్త ఊపు
- ఆర్టీఐహెచ్ స్పోక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ.




**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 20 (మనం న్యూస్)** ఓ చిన్న ఆలోచన సరికొత్త ఆవిష్కరణకు ఆపై విజయవంతమైన పరిశ్రమ స్థాపనకు కారణమవుతుందని.. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్)తో స్టార్టప్లకు సరికొత్త ఊపు వస్తుందని.. ఈ వినూత్న వ్యవస్థను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ను ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్గా విజయవాడ ఎనికేపాడులోని ఆర్టీఐహెచ్ స్పోక్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎనికేపాడు ఆర్టీఐహెచ్ స్పోక్ కార్యాలయం నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు వంశీ ఆదిత్య (మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్), విట్ - అమరావతి డైరెక్టర్ జి.సోమశేఖర్, కె.రాజశేఖర్ (సీఈవో, హ్యాచ్ల్యాబ్ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, ఏపీ), కె.లలిత ప్రసాద్ (సీఎఫ్వో, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్), ఔత్సాహక పారిశ్రామికవేత్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలకు, కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్టాటా ఇన్నొవేషన్ హబ్ను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారని.. దీనికి అనుసంధానంగా విజయవాడతో పాటు మొత్తం అయిదు ప్రాంతాల్లో స్పోక్లను ప్రారంభించినట్లు వివరించారు. పరిశ్రమల స్థాపనకు కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి అవసరమైన సహాయ సహకారాలు ఈ స్పోక్ ద్వారా అందించడం జరుగుతుందని.. పరిశ్రమలతో అనుసంధానించడంతో పాటు అవసరం మేరకు నైపుణ్య శిక్షణ, పెట్టుబడి వనరులు, మార్కెటింగ్ వ్యూహాలు ఇలా వివిధ అంశాల్లో మద్దతుగా నిలుస్తుందన్నారు. ఆలోచన అనేది ఎంత ఇన్నొవేటివ్గా ఉంటే వచ్చే ప్రొడక్ట్ కూడా అంతే ఇన్నొవేటివ్గా ఉంటుందని.. ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే గొప్ప లక్ష్యాన్ని సాకారం చేయడంలో భాగంగా ప్రభుత్వం ఆర్టీఐహెచ్ను ప్రారంభించినట్లు వివరించారు. ఈ హబ్ ఓ అరుదైన అవకాశమని.. యువత సద్వినియోగం చేసుకోవాలని.. ప్రమోటర్లు, సహ ప్రమోటర్లు సహాయంతో స్పోక్ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

### దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి: 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కృషిచేస్తున్నారని ఇందులో భాగంగా నేడు ఆర్టీఐహెచ్ను ప్రారంభించినట్లు 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. కామన్ వర్క్ ప్లేస్తో పాటు ఓ స్టార్టప్ స్వయం సమృద్ధి సాధించి ఆయా రంగాల్లో మంచి పారిశ్రామికవేత్తగా నిలదొక్కుకునేందుకు ఈ హబ్ చేయూతనందిస్తున్నారు. ఆధునిక శాస్త్రసాంకేతిక రంగాల్లోనూ నైపుణ్య శిక్షణ, మార్కెట్లో నిలదొక్కుకునే సామర్థ్యం అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. స్టార్టప్ ఇండియాతో దేశం యూనికార్న్ కంపెనీల్లో వడివడిగా ముందుకెళ్తోందని.. స్టార్టప్ల పరంగా రాష్ట్రం కూడా ప్రగతి పథాన పయనిస్తుందని, ఆర్టీఐహెచ్ వంటి వినూత్న వేదికలు యువ టాలెంట్ను ప్రోత్సహిస్తాయని లంకా దినకర్ పేర్కొన్నారు.

### కొత్త ఆలోచనలతో సరికొత్త ప్రాజెక్టుల రూపకల్పన: జేసీ ఎస్.ఇలక్కియ

ఔత్సాహిక యువత కొత్త ఆలోచనలతో ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారని, వీరికి అన్ని విధాలా ఆర్టీఐహెచ్ హబ్, స్పోక్ల ద్వారా మద్దతు లభిస్తుందని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సరికొత్త ఆవిష్కరణలు దిశగా నడిపించేందుకు రతన్టాటా ఇన్నొవేషన్ హబ్ దోహదం చేస్తుందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన యువత ఈ స్పోక్ను ఉపయోగించుకోవచ్చని వివరించారు. అదేవిధంగా ఆర్టీఐహెచ్ స్పోక్ నిర్మాణం, కార్యకలాపాలను కూడా జేసీ వివరించారు. కార్యక్రమంలో స్వారన్స్ డ్రోన్స్ స్కాన్ క్యూర్, క్యూ ప్రకృతి, కిసాన్ కనెక్ట్, వా బ్రెయిన్, విన్స్పైర్, ది 99 కమ్యూనిటీ, డెమోక్రిటో, బుక్ మై సర్వీస్ వంటి 22 స్టార్టప్లు స్టాళ్లను ఏర్పాటు చేసి, తమ సేవలను వివరించాయి. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, విజయవాడ గ్రామీణ తహసీల్దార్ బి.సుగుణ, వివిధ స్టార్టప్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముసునూరులో పింఛను రాని వారి ఆవేదన



**ముసునూరు, ఆగస్టు 20 (మనం న్యూస్):** పింఛను కోల్పోయిన వారు స్థానిక ఎంపిడిఓ సత్యనారాయణను కలసి తమ పింఛను తీసివేశారని విన్నవించారు. పింఛను లేకుండా ఎలా బ్రతకాలంటూ వారు ఎంపిడిఓను ప్రశ్నించారు. ఏపని చెయ్యలేమనీ, గత 2008 నుండి పింఛను తీసుకుంటున్న వారికి ఇప్పుడు హఠాత్తుగా పింఛను ఆపడం దారుణమని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. తాము వయస్సు రీత్యా 65 సంవత్సరాలు నిండిన వారు, దివ్యాంగులు తాము ఎలా బ్రతకాలి అని ఎంపిడిఓ ముందు తమ ఆవేదనను తెలిపారు. తమ బాధను అర్థం చేసుకొని తమకు న్యాయం చేయాలి వారు విజ్ఞప్తి చేశారు. తమ లాంటి వారు ప్రభుత్వానికి భారమయ్యామా అంటూ వారు వేడుకున్నారు . తమ నోరు కొట్టడం సరికాదని అన్నారు. తమ లాంటి అభాగ్యుల పింఛను లాక్కోవడం చోచనీయమన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పున:పరిశీలించి తమకు పింఛను ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీకాకుళం జిల్లాకు సర్దార్ గౌతు లచ్చన్న పేరు పెట్టాలి

**సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ విన్నపం**

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందించిన జంపాన శ్రీనివాసగౌడ్**



**ఉయ్యూరు ఆగస్టు 20 (మనం న్యూస్):** రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ను సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గౌతు లచ్చన గౌరవార్థం ఆయన జయంతి అధికారికంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. జిల్లాల పేర్ల మార్పు కోసం జారీ చేసిన ఎ..ఖ్లూ.1378 ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు 'సర్దార్ గౌతు లచ్చన్న' పేరు కేటాయించాలని ఆయన మంత్రిని విన్నవించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా జీవితాన్ని అంకితం చేసిన లచ్చన్న గారు, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తరువాత 'సర్దార్' బిరుదు పొందిన అరుదైన గౌరవాన్ని లచ్చన్న అందుకున్నారు. పేదల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పోరాడారు. సత్యనిష్ట, ధైర్యం, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన ఈ మహనీయుడి పేరు జిల్లాకు కేటాయించడం ద్వారా శ్రీకాకుళం ప్రజలకు గౌరవం చేకూరుతుందని జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. జిల్లా ప్రజల మనసులో అపారమైన గౌరవం ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న పేరును జిల్లాకు కేటాయించడం స్థానిక అభిమానం, చారిత్రక గౌరవానికి కూడా నిదర్శనంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఆలోచనకు మద్దతు పలుకుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమర యోధుడుగానే కాకుండా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అండగా సామాజిక న్యాయం కోసం వారి పక్షాన ఉద్యమ పోరాటాలు చేసి సాధించిన మహోన్నత వ్యక్తిగా సర్దార్ గౌతు లచ్చనకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంటే రెండు తెలుగు రాష్ట్రల వ్యాప్తంగా ఉన్న ఆయనఅభిమానుల నుండి ప్రభుత్వనికి హర్షం వ్యక్తం అవుతుందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లాకు కుదరకపోతే మరో జిల్లాకు అయినా సర్దార్ గౌతు లచ్చన పేరు పెట్టాలని కోరారు. శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రాన్ని స్వీకరించిన మంత్రి సత్య ప్రసాద్ ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతానని తెలిపారు.




# స్త్రీ శక్తి పథకం.. సూపర్ సక్సెస్.

- మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు పథకం భారం కాదు బాధ్యత
- మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, రవాణా, యువజన మరియు క్రీడాశాఖామంత్రి

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 20 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం మహిళామూర్తులకు సూపర్ సిక్స్ పథకం లో భాగంగా అందించిన మరో కానుక స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లో పథకం అమలు తీరును అధ్యాయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వలేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీమ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రికల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. కొండ(ఘాట్ రోడ్) ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత

- లబ్ధిదారుల తరపున సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు
- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- 101 మంది లబ్ధిదారులకు రూ.82, 03,433 సహాయం



**అవనిగడ్డ ఆగస్ట్ 20 ( మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 101 మంది లబ్ధిదారులకు రూ.82 లక్షల 3వేల 433లను ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదల వైద్య ఖర్చులకు ఉదారంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం కోసం దరఖాస్తు చేసిన పేదలకు సాధ్యమైనంత వేగంగా ఆర్థిక సహాయం అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నిరూపిస్తున్నారని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 101 మంది లబ్ధిదారులకు రూ.82,03,433 సహాయం మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఏసీఎస్ సభ్యుల ప్రమాణస్వీకారం



**చల్లపల్లి ఆగస్ట్ 20 (మనం న్యూస్):**చల్లపల్లి మండలం కొత్తమాజేరులో పీఏసీఎస్ నూతన అధ్యక్షులు తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే నాయకులతో సొసైటీ త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన పాలకవర్గం రైతులకు సక్రమంగా రుణాలు, యూరియా సరఫరా చేసి మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జనసేన చల్లపల్లి, మోపిదేవి మండలాల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేదు

- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం

**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 20 (మనం న్యూస్):** వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం సాయంత్రం రామలింగేశ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్ ప్రాంతం చివర గల రిటైనింగ్ వాల్ వద్ద వరద ముందస్తు చర్యల్లో భాగంగా చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ వద్ద లేదు రెగ్యులేటర్ వద్ద ఐమ్యూనిటీ సెక్రటరీలు మూడు షిఫ్ట్ లలో 24 గంటలు ఎప్పటికప్పుడు అక్కడున్న రీడింగ్ ని తమకు సమర్పిస్తున్నారని, ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానది ప్రవాహం కానీ, వెలగలేరు వద్ద బుడమేరు ప్రవాహం కానీ అదుపులోనే ఉన్నాయని ఎటువంటి ప్రమాదం లేదని, అయినప్పటికీ వరద ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజల నివాస స్థలాల్లోకి నీరు చేరకుండా, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని, ఇంతకుముందు 30 హెచ్ పి సామర్థ్యం గల మోటర్ ను 120 హెచ్ పి సామర్థ్యం వరకు పెంచి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ అన్నారు. ఈ చర్యలు వరద హెచ్చరిక జారీ చేసిన దగ్గర నుండి ఏర్పాట్లు చేసుకున్నారని, వరద ముంపు ప్రాంతాల్లో ప్రతి చోట ఇటువంటి ఏర్పాట్లను చేసి ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకునేందుకె ఫ్లడ్ రెస్పాన్స్ టీమ్లను 24 గంటలు, మూడు షిఫ్ట్ లో పెట్టుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారని తెలిపారు.




# దేశంలో స్థిరమైన వ్యర్థ నిర్వహణ, వనరుల పునరుద్ధరణ

- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని).



**ఢిల్లీ, ఆగస్టు 20 (మనం న్యూస్)** దేశంలో స్థిరమైన వ్యర్థ నిర్వహణ, వనరుల పునరుద్ధరణ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు కలిసి లోక్సభలో అడిగిన ప్రశ్నకు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం , భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ బుధవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వ విభాగాల మద్దతుతో గాజు, ప్లాస్టిక్లు, ఇ-వ్యర్థాలు, లోహాలు , ఇతర సేంద్రీయేతర ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడానికి అనేక ఆధునిక సాంకేతికతలు అభివృద్ధి చేయబడ్డాయని, ఈ సాంకేతికతలు స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం, వ్యర్థ వనరుల సమర్థ వినియోగాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ కింద ప్రాజెక్టులకు రూ.44.72 కోట్లు కేటాయించిందని, అందులో రూ.40.09 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారు. సిఎస్ఐఆర్ అనుబంధ ప్రయోగశాలలకు సాంకేతిక అభివృద్ధి కోసం రూ.71.12 కోట్లు కేటాయించిందని, ఎంఈఐటివై సర్క్యులర్ ఎకానమీ యాక్షన్ ప్లాన్లో భాగంగా రూ.165.28 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఆమోదించి, అందుల్లో 46.06 కోట్లు విడుదల చేసిందని, వాణిజ్యీకరణలో భాగంగా సిఎస్ఐఆర్ ప్రాజెక్టులు రూ.12.72 కోట్లు, ఎంఈఐటివై మద్దతు ప్రాజెక్టులు రూ.16.50 కోట్లు ఆదాయం సాధించాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం వినూత్న రీసైక్లింగ్ సాంకేతికతలను పరీక్షించి ధృవీకరించడానికి పలు పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించిందని, వడోదర గతి శక్తి విశ్వవిద్యాలయంలో 5 టీపీడీ సోలార్ ప్రీ-హీటెడ్ పైలట్ ప్లాంట్ మున్సిపల్ ఘన వ్యర్థాలను ప్లాస్టో-ఫ్యూయల్గా మార్పిడి చేస్తుందని, ముంబై ఐసీటీలో వెహికిల్-మౌంటెడ్ ప్లాస్టిక్-టు-ఫ్యూయల్ కన్వర్షన్ యూనిట్ రోజుకు 100 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాసెసింగ్ చేస్తుందని, ఐఐటి మద్రాస్ జీరో-డిశ్చార్జ్ ఈ-వేస్ట్ రికవరీ ప్లాంట్ 100 కిలోల పిసిబిలను ప్రాసెసింగ్ చేస్తుందని, సిఎస్ఐఆర్- ఎన్ఎంఎల్ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీల రీసైక్లింగ్ పైలట్ ప్లాంట్, డెహ్రాడూన్ సిఎస్ఐఆర్- ఐఐపీ రోజుకు ఒక టన్ను సామర్థ్యంతో ప్లాస్టిక్ వ్యర్థాలను డీజిల్గా మార్చే సౌకర్యం ఉందని, సిఎస్ఐఆర్ - సిఆర్ఆర్ఐ రోడ్డు నిర్మాణంలో స్టీల్ స్లాగ్ వినియోగం టాటా స్టీల్, జెఎస్డబ్ల్యు, ఏఎంఎన్ఎస్ ఇండియా, ఆర్ఐఎన్ఎల్, ఎన్ హెచ్ఎఐ , బిఆర్ఓ సహకారంతో ప్రాజెక్టులు పనిచేస్తున్నాయని కేంద్రమంత్రి వివరించారు.

# కరకట్ట రక్షణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కోడూరు, ఆగస్ట్ 20 (మనం న్యూస్):** వరద నేపథ్యంలో ఉల్లిపాలెం సమీపంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కృష్ణా నది కరకట్ట రక్షణ పనులను బుధవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. సందర్భంగా ఉల్లిపాలెం అవుట్ పాల్స్ స్లూయిజ్ కు ఎగువ ప్రక్క ఒక చోట,దిగువప్రక్క రెండు చోట్ల కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి బాదులు పాతి,తడికెలు,పట్టాలు అడ్డం పెట్టి ఇసుక మూటలు వేస్తున్నట్లు ఇరిగేషన్ డి ఈ ఈ బి బి ఎస్ గణపతి బుద్ధప్రసాద్ కు వివరించారు. విశ్వనాధపల్లి, పిట్టల్లంక, లింగన్నకోడు, కోడూరు, ఉల్లిపాలెం, ఔట్ ఫాల్ స్లూయిజుల వద్ద నుంచి వరద నీరు డ్రైనేజీల ద్వారా ఎగువకు రాకుండా అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసినట్లు డి ఈ ఈ తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ వరద ఉధృతి తగ్గేంతవరకు అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పూత బోయిన సీతారత్న సాయిబాబు, మార్కెటింగ్ యాడ్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉల్లిపాలెం నీటి సంఘం అధ్యక్షులు ఇంజినేని శివాజీ, అప్పికట్ల వినోద్ ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నందిగామలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభ




**నందిగామ టౌన్,ఆగస్టు20(మనం న్యూస్) :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నందిగామ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభ నందిగామ సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ మహా సభకు దాసవరపు సైదా అధ్యక్షత వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జ్యోతి బస్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎంన్. సి హెచ్ సుప్రజ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం మున్సిపల్ వర్కర్ యూనియర్ పని చేస్తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలని కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలినీ చనిపోయిన కార్మికుల స్థానంలో వాళ్ల కుటుంబ సభ్యుల్ని విధుల్లోకి తీసుకోవాలని కార్మికులకి యూనిఫారం, సబ్బులు, కొబ్బరినూనె, వర్షాకాలం రైన్ కోర్టు, ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షుడిగా దసవరపుసైదా, కార్యదర్శిగా సలికేటి నరేష్, గౌరవ అధ్యక్షులుగా కె. గోపాల్, కోశాధికారిగా కోండ్రు రాజారావు, ఉపాధ్యక్షురాలుగా పుట్టా మాణిక్యం, కమిటీ సభ్యులుగా చంద్ర, రుత్తుమ్మ, బేబీ, నాగరాజు, ప్రసాదు,నతానేలు లను ఎన్నుకున్నారు

# విజయవాడకు చెందిన డాక్టర్ గుగాంపు అనే అంతర్జాతీయ ఇంద్రజాలికుడికి అమెరికన్ మెర్లిన్ అవార్డు



**విజయవాడ తూర్పు, ఆగస్టు 20 (మనం న్యూస్):** విజయవాడకు చెందిన డాక్టర్ గుగాంపు అనబడే ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజాలికుడికి అత్యంత ప్రతిష్టాత్మకమైన అమెరికన్ మెర్లిన్ అవార్డు రెండవ సారి లబించింది. ఈ నెల 7న తేదీన అమెరికా లాస్ వెగాస్ లో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో ఆయన ప్రతిష్టాత్మక మెర్లిన్ అవార్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా దేశవిదేశాల నుండి ఈ అవార్డుకి 37 మంది అంతర్జాతీయ ఇంద్రజాలికులు ఎంపిక కాబడ్డారని అన్నారు. మరొక అంతర్జాతీయ ఇంద్రజాలికులు తెలుగు వారైన విశాఖపట్నానికి చెందిన బి.ఎస్ రెడ్డితో మ్యాజిక్ లో అత్యున్నత పురస్కారమైన అమెరికన్ మెర్లిన్ అవార్డును తీసుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్ మెజీషియన్ సొసైటీ చైర్మన్ టోనీ హసీని నుండి ఈ పురస్కారాన్ని స్వీకరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని తీసుకోవడం మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు. ఈ మెర్లిన్ అవార్డును రెండవ సారి అందుకున్నట్లు ఆయన తెలిపారు. 2016లో మొదటి సారి గా ఈ అవార్డు తీసుకున్నట్లు తెలిపారు. ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన మెర్లిన్ అవార్డును ఆస్కార్ ఆఫ్ మేజిక్ గా పిలుస్తారని గుగాంపు పేర్కొన్నారు. తను ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన కళారంగానికి, తనను ప్రోత్సహించి తన ప్రతి విజయంలో ముఖ్య భూమిక పోషించిన కళాభిమానులకు, పుట్టిన విజయవాడ గడ్డకు, మాతృదేశానికి ఎప్పుడూ రుణపడి ఉంటానని డాక్టర్ గుగాంపు తెలియజేశారు.

# దుర్గ గుడిలో నిద్రావస్థలో వైదిక కమిటీ..?

మొదటి పేజీ తరువాయి

- **విచారణ కమిటీ నివేదిక గురించి వైదిక కమిటీ ఎందుకు పట్టించుకోదు..?**

**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 20 (మనం న్యూస్):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ గుడిలో 2023 దసరా శరన్నవరాత్రులలో గర్భ గుడిలోకి బడా వ్యాపారిని తీసుకెళ్లిన ఘటనలో విచారణ కమిటీ నివేదికను ఇచ్చి కూడా రెండేళ్లయినా అడగాల్సిన వైదిక కమిటీ సభ్యులు ఎందుకు ఇఓ ను అడగడం లేదని స్థానికంగా వాధనలు వినిపిస్తున్నాయి. హింధూ ఆచారాలను, సాంప్రదాయాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఆలయంలో ఘటనలు జరుగుతుంటే వైదిక కమిటీ ఏంచేస్తుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దుర్గ గుడిలో ఎలాంటి ఘటనలు జరిగినా గానీ ఆలయ అధికారుల కంటే ముందుగా స్పందించే భాధ్యత వైదిక కమిటీ ఉంది. వైదిక కమిటీని ఏర్పాటు చేసిందే అందుకోసం. కానీ దుర్గ గుడిలో ఎన్ని ఘటనలు జరిగినా వైదిక కమిటీ ప్రక్షక పాత్ర పోషించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైదిక కమిటీలో కీలకంగా ఉన్న ప్రధాన స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ మౌనం పాటించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గర్భ గుడిలోకి బడా వ్యాపార వేత్తను తీసుకెళ్లారని మీడియాలో కోడై కూస్తున్నా, విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను తొక్కిపట్టారని తెలిసినా కూడా వైదిక కమిటీ నోరు మెదపడం లేదు ఎందుకని అని భక్తులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వైదిక కమిటీకి కూడా ఆమ్యా ఆమ్యాలు అందాయా అనే అనుమానాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారు. లేని పక్షంలో గర్భ గుడిలోకి ఓ బడా వ్యాపారిని తీసుకువెళ్లిన దారణమైన ఘటనతో రాష్ట్రమంతా అల్లకల్లోలంగా మారినా కూడా భక్తుల మనోభావాలను కూడా వైదిక కమిటీ పరిగణలోకి తీసుకోకుండా విచారణ కమిటీ నివేదికను బయట పెట్టడానికి మీన మేషాలు లెక్కిస్తున్న ఆలయ అధికారులను వైదిక కమిటీ ఎందుకు నిలదీయడంలేదంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గర్భ గుడిలోకి బడా వ్యాపారి నంద కిషోర్ ను ఎవరు తీసుకెళ్లారు..? వైదిక కమిటీ పాస్ ఇవ్వడం వెనుక ఎవరు ఉన్నారు...? విచారణ కమిటీ నివేదికను ఎవరు దాచారు ..? వంటి పలు ప్రశ్నలకు వైదిక కమిటీ గానీ , ఇటు ఇఓ గానీ సమాదానాలు చెప్పకుండా కాలయాపన చేయడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా విచారణ కమిటీ నివేదికను బయట పెట్టి, దుర్గ గుడిలో జరిగిన అవకతవకల పైన భక్తుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన భాధ్యత అటు ఇఓ పైన, ఇటు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ ల పైన ఉంది. ఇదిలా ఉండగా బుదవారం నాడు దుర్గ గుడికి వచ్చిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి గుట్టుచప్పుడు కాకుండా సమీక్షా సమావేశం నిర్వహించి, మీడియాతో మాట్లాడకుండా నిష్క్రమిచడం పట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# సత్యన్నారాయణపురంలో పర్యటించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట ఆగస్టు 20 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక 27వ వార్డు సత్యనారాయణపురంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి గౌరవ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వారి ప్రధాన సమస్యలను అడిగి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చిన్నచిన్న మరమ్మత్తులు తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన రెండు రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు బోరు కావాలని అడగడంతో వారం రోజుల్లో బోరు వేయిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షియోమీ ఇండియా నుంచి రెడ్మీ 15 5జీ




**గాంధీనగర్ ఆగస్టు 20 మనం న్యూస్:** గ్లోబల్గా 15 సంవత్సరాల ఆవిష్కరణలను, భారతదేశంలో 11 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా షియోమీ ఇండియా, రెడ్మీ 15 5జీని ప్రారంభించింది. ఈ కొత్త పరికరం శక్తి, పనితీరు, శైలిని మిళితం చేస్తుంది, ఇది నేటికనెక్టెడ్ వినియోగదారుల కోసం రూపొందించబడింది. రెడ్మీ 15 5జీ, సెగ్మెంట్లో మొదటిసారిగా 7000 ఎంఏహెచ్ ఈవీ-గ్రేడ్ సిలికాన్-కార్బన్ బ్యాటరీని పరిచయం చేస్తుంది. ఇది 33 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్, 18 వాట్ రివర్స్ ఛార్జింగ్తో 48 గంటల వరకు పవర్ను అందిస్తుంది. ఆండ్రాయిడ్ 15తో కూడిన షియోమీ హైపర్ ఓఎస్2పై నడుస్తూ, ఇది అధునాతన ఇంటెలిజెన్స్, సున్నితమైన మల్టీటాస్కింగ్ను అందిస్తుంది. ఈ నెల 28 నుండి ఫ్రాస్టెడ్ వైట్, మిడ్నైట్ బ్లాక్, శాండీ పర్పుల్ రంగుల్లో లభ్యం కానున్న ఈ ఫోన్ ధరలు రూ. 14,999 నుండి ప్రారంభమవుతాయి.

# ఇంద్రకీలాద్రి దసరా మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 24 (మనం న్యూస్ ):** వన్ టౌన్ బ్రాహ్మణవీధి జమ్మిదొడ్డి మీటింగ్ హాల్ లో సమీక్షా సమావేశం ఏర్పాటు సమీక్షా సమావేశం లో పాల్గొన్న విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు సుజనా చౌదరి, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్ర మోహన్ దుర్గ గుడి ఈవో శీనా నాయక్,వివిధ శాఖల ఉన్నతాధికారులుసెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు 11 రోజులు జరుగనున్న దసరా ఉత్సవాలు దేవదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గతం కంటే ఘనంగా ఉత్సవాల నిర్వహణ కు సిద్ధం కావాలని దసరా ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు మూలా నక్షత్రం, విజయ దశమి రోజు లలో ప్రతీ భక్తునికి ఉచిత లడ్డు ప్రసాదం అందిస్తాం. ఆధ్యాత్మిక ఉత్సవ సన్నద్దత అన్ని శాఖల్లో ఉండాలి భక్తులకు త్రాగు నీరు అన్న ప్రసాదం సమృద్ధిగా అందాలి దుర్గమ్మ దర్శనాల్లో సామాన్య భక్తునికే ప్రధమ ప్రాధాన్యత ప్రకాశం బ్యారేజ్ దేవస్థాన ప్రాంగణం చక్కగా విధ్యుత్ వెలుగులు తో ఉండేలా చర్యలు తీసుకోవాలి.వైదిక కార్యక్రమములు చక్కగా జరిగేలా స్థానా చార్య, వైదిక కమిటీ ప్రధాన అర్చకులు బాధ్యత వహించాలి కృష్ణా హారతులు దశరా లో వైభవం గా జరిగేలా చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడతూ ఈ సారి ఉత్సవాలకు ముందస్తు గానే ఏర్పాట్లు పారిశుధ్య ఏర్పాట్లు చక్కగా చూడాలి దాతల సహకారం తీసుకోవాలి విజయవాడ ఖ్యాతి పెంచేలా ఉత్సవాల నిర్వహణ జరగాలి దసరా పనుల అంచనాలు పెరగకుండా క్షుణ్ణంగా పరిశీలించాలి.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 20 (మనం న్యూస్):** విజయవాడ భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ లో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు దేశ రాజకీయాల్లో శ్రీ రాజీవ్ గాంధీ తనదైన ముద్ర వేశారని కంప్యూటర్లు, టెలి కమ్యూనికేషన్ వంటి రంగాలలో ఆయన అనేక ముఖ్య సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశంలో కంప్యూటరైజేషన్, టెలి కమ్యూనికేషన్ విప్లవానికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వి.గురునాధం, శ్రీ కొలనుకొండ శివాజీ, శ్రీమతి పి. శాంతకుమారి, శ్రీ చింతల మోహనరావు, శ్రీ బొర్రా రవి, శ్రీ వేముల శ్రీనివాస శ్రీ కండేలా ప్రసాద్ పాల్గొన్నారు

# దుర్గమ్మ అన్నదాన ట్రస్ట్‌కు రూ. 1,00,116 విరాళం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 (మనం న్యూస్):** విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రి ఆర్ మురళి శ్రీనివాస్ భార్య నాగ సౌజన్య కుమారుడు ప్రణవ్ అర్జున్ పేరు మీద రూ. 1,00,116 లను అన్నదాన పధకమునకు ఆలయ అధికారులను కలిసి విరాళం సమర్పించారు.

# రావిరాలలో అధికారుల పర్యటన

- **రావిరాల గ్రామస్తులను పునరావాస కేంద్రాలకుతరలింపు**



**జగ్గయ్యపేట, ఆగస్టు 20, మన న్యూస్:** కృష్ణా నదికి భారీగా వరద వస్తున్న నేపథ్యంలో జగ్గయ్యపేట మండలం రావిరాల గ్రామం వ ద్ద కృష్ణానది పొంగిపొర్లుతున్న సందర్భంగా రావిరాల గ్రామ ప్రజలను తాసిల్దార్ మనోహర్ ,ఎంపీడీవో నితిన్ లు ఆ గ్రామంలో పర్యటించి గ్రామస్తులను అప్రమత్తం చేశారు. కృష్ణానది వరదను అనుక్షణం పర్యవేక్షిస్తూ న్నారు. 24 కుటుంబాలు ముంపు గురి అయ్యే అవకాశం ఉన్నట్లుగా గుర్తించడంతో వారిని పునరావాస కేంద్రానికి తరలించేందుకు ఏర్పాట్లను చేశారు.

# సెల్ఫ్ డిఫెన్స్ పై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల పై విధ్యార్థినీ విధ్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృంధాలు

**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 20 (మనం న్యూస్ ):** యువతకు/పిల్లలకు అర్ధమయ్యేలాగా చిన్న చిన్న అవగాహనా వీడియోలునగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న ఇంటర్ సెప్టర్ మరియు యాంటీ నార్కోటిక్/ఈగల్ టీం బృందాలుమహిళలకు శక్తి యాప్ ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృందాలు మహిళలు మరియు బాలికల యొక్క రక్షణ కొరకు కల్పించబడుతున్న మహిళా చట్టాలను గురించి మహిళలకు, విధ్యార్థినీ విధ్యార్థులకు శక్తి యాప్, అత్యవసర సేవలైన కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా మరియు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ఆపద సమయాలలో ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసా కల్పించాలనే సదుద్దేశంతో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ , పర్యవేక్షణలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిదిలోని శక్తి టీం బృంధాలు, మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు మరియు బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది అదే విధంగా అనుమానిత ప్రదేశములపై నిఘా పటిష్టం చేయడంతోపాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేయడం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకోవడంతో వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 49 వ్యక్తులకు జైలు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 20 (మనం న్యూస్ ):** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది.3వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 49 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఏడవ అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కమ్ రైల్వే కోర్టు లో ప్రవేశపెట్టగా గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.వి.ఎస్.శర్మ 06 మందికి ఒకొక్కరికి 7 రోజుల పాటు జైలు మరియు మిగిలిన 43 మంది వ్యక్తులకు ఒకొక్కరికి రూ.10,000/ చొప్పున రూ 4,30,000/- జరిమానా విధించడం జరిగింది ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేయటం జరిగింది

# ధాన్యం సేకరణ పై కలెక్టర్ సమీక్ష

**మచిలీపట్నం, అగస్టు 20,(మనం న్యూస్):** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టరేట్ కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ధాన్యం సేకరణ పై సన్నాహక సమావేశాన్ని అధికారులతో నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ,జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లాలో రైతులు ప్రస్తుతం వరి నాట్లు వేశారని, వరి కోతలు కోసి నవంబర్ మొదటి వారానికి పంట చేతికి వస్తుందన్నారు. ఆ సమయానికి రైతు సేవా కేంద్రాలు, మిల్లర్లు, గోనె సంచులు, రవాణా చేసే వాహనాలు అన్ని కూడా సంసిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఎఫ్ సి ఐ గోదాములో కూడా ధాన్యం నిల్వలు ఉంచుకునేందుకు ముందుగానే అనుమతులు తీసుకుంటున్నట్లు తెలిపారు.



# హనుమాన్ జంక్షన్ నుండి రాజధాని అమరావతికి బస్ సర్వీస్ ప్రారంభం




**హనుమాన్ జంక్షన్ : ఆగస్ట్ 20 ( మనం న్యూస్ ):** హనుమాన్ జంక్షన్ ఆర్ టి సి బస్ స్టాండ్ నుండి అమరావతి కి బుదవారం నుండి సర్వీస్ ను ప్రారంభించారు. ఉదయం 7 45 హనుమాన్ జంక్షన్ లో బయలుదేరి అమరావతికి 10-15 చేరుకుంటుందని గన్నవరం అర్ టి సి డి పో మేనేజర్ శివాజీ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు అమరావతిలో బయలుదేరి 7 గంటలకు హనుమాన్ జంక్షన్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. గత సంవత్సరం క్రితం మాజీ జేడీ పి టి సి సభ్యులు వేగి రెడ్డి పాపారావు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ద ష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వేగిరెడ్డి పాపారావు కతజ్ఞతలు తెలిపారు.